**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 26 ఏప్రిల్, 2023.**

విజన్ 2045 పేరుతో మోడీ విధానాలతో తాను ఏకీభవిస్తున్నట్టుగా చంద్రబాబు నాయుడు రిపబ్లిక్ టీవీ చర్చల్లో చెప్పడం చూస్తే ఆయనకు రాష్ట్రం పట్ల, రాష్ట్ర అభివృద్ధి పట్ల, ప్రజల సంక్షేమ పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, వన్నె చింతలపూడిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వసంత కుమార్ సంస్కరణ సభలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యానం చేశారు. మోడీ విధానాలు ఈరోజు దేశాన్ని సంక్షోభంలో నెట్టాయి. ఆ మోడీ విధానాలనే జగన్మోహన్ రెడ్డి గారు ఇక్కడ అమలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డితో ఇక్కడ పోట్లాడుతానంటూ ఆ విధానాలతో విభేదం లేనట్టు చెప్పటం అంటే ప్రజలను మోసగించడమే. గతంలో చంద్రబాబు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ విధానాలను అమలు జరిపినందుకే ప్రజల తిరస్కరణకు గురైన అనుభవం నుండి ఆయన ఇంతవరకు పాఠం నేర్చుకోకపోవడం విచారకరం.

మోడీ ఆర్థిక విధానాలతో ఏకీభవిస్తున్నానని చెప్పినటువంటి చంద్రబాబు నాయుడు గారు అదే మోడీ మతోన్మాద విధానాలపై పల్లెత్తు మాట అనకపోవడం అత్యంత ఆందోళనకరమైన విషయం. మన కళ్లెదుటే రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నా, పార్లమెంటరీ వ్యవస్థలను బలహీన పరుస్తున్నా పార్లమెంట్లో గాని బయట గాని తెలుగుదేశం మాట్లాడకపోవడం శోచనీయం.

దేశంలో, బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనారిటీల పైన, దళితుల మీద దాడులు చేస్తున్నా కనీసం మాట మాత్రం కూడా ఖండించకపోవడంపై చంద్రబాబునాయుడు గారు పునరాలోచించుకోవాలని శ్రీనివాసరావు కోరారు. ఇది లౌకికవాదానికి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేటువంటి విధానం కాదన్నారు.

మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలపైనే మోడీతో విభేదిస్తున్నట్లు చెబుతున్న మాజీ ముఖ్యమంత్రి గారు గత నాలుగు సంవత్సరాలలో కనీసం దానిమీద ఎలాంటి ఉద్యమాలు నడప లేదు. కనీసం విభేదించినట్లు కూడా ఎప్పుడు ప్రకటించలేదు. ఇప్పటికైనా ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు కోసం బిజెపితో పోరాటానికి ముందుకు రావాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

లౌకికవాద పరిరక్షణ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాల కోసం బిజెపితో స్పష్టంగా విడగొట్టుకొని దానిపై పోరాడే దానికి ముందుకు రావాలని చంద్రబాబు నాయుడు గారిని కోరుతున్నట్లు శ్రీనివాసరావు చెప్పారు.

J. Jayaram

**(జె.జయరాం)**

ఆఫీసు కార్యదర్శి